దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
17-8-2025
WWW.DASHANEWS.COM

# పేద ఆర్యవైశ్య కుటుంబానికి 57 వేల ఆర్థిక సహాయం అందజేత

❖ పట్టణ నిరాశ్రయుల కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందజేసిన వాసవి క్లబ్ సభ్యులు.



**దశ సూర్యాపేట ప్రతినిధి:** అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గజ్జి సుమతి కుటుంబానికి సూర్యాపేట వాసవి క్లబ్ సభ్యులు భానుపురి సేవా బృందం సభ్యులు అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి చెందిన సుమతి మరణించడంతో దహన సంస్కారాలు చేయడానికి డబ్బులు లేకపోవడంతో సుమతి బంధువు నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాచకొండ శ్రీనివాస్ తనవంతుగా వెయ్యి రూపాయలు మొదటగా సాయం చేసి తన మిత్రులు, సోషల్ మీడియా గ్రూప్ ల ద్వారా దాతల సహకారంతో జమచేసిన సుమారు 57 వేల రూపాయలను శనివారం పట్టణ నిరాశ్రయిల కేంద్రంలో ఉంటున్న సుమతి బంధువులకు అందజేశారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ.. సేవకు మారుపేరు వాసవి క్లబ్ అని, కరోనా కష్టకాలం మొదలు ఏ విపత్తు ఎదురైనా వాసవి క్లబ్ సభ్యులు ఎలాంటి సేవ చేయడానికైనా ముందుటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మంచాల శ్రీనివాస్, భానుపురి సేవ బృందం నిర్వాహకుడు శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు. ఆనంతతం దాతల సహకారంతో పట్టణ నిరాశ్రయిల కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను నిర్వహకురాలికి అందజేశారు.

## కులం -మతం, మన బలమా!

దేశములో కులముంది,
మతముతొ ముడిపడివుంది
రాజ్యాంగం ప్రకారం
అందరికి ఓటు, హక్కులున్నాయి

కులము పేరుతో దూశించడం
మతం పేరుతో ద్వేశించడం
తగదు
చట్ట పరమైన శిక్షలుంటాయి,
అది
ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకం

అహంకారంతో, ధనబలముతో
అధికారము,ఎవరి అండతొనో
శృతిమించి మాట్లాడుడు,
తదుపరి
క్షమించమని వేడుకొనుడు
పరిపాటి

కులుము బలంగా
మతము బంధమై
పైకి తెలియకుండా
నివురుగప్పిన నిప్పుల ఉంటుంది

ఇంకను దళితులంటే చిన్నచూపు
వెనుకబడిన వారిపై అణిచివేత
డబ్బునోళ్లదె రాజ్యం, అధికారం
కొందరి అగ్రకుటుంబాలదె
పెత్తనం

ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలు
ఎదిరిస్తే కేసులు, జైళ్లు
ప్రభుత్వం, కోర్టులు
ఆదుకుంటున్న పైసా,పలుకుబడి
ఎలుబడి కాకూడదు

ఇది మారాలి, అభివృద్ధి వైపు
చూడాలి
వ్యక్తిగత దూషణలు మానాలి
విశ్వాసలను గౌరవించాలి
స్వేచ్ఛగా బ్రతకనివ్వాలి

పరస్పర గౌరవముతొ జీవించాలి
అందరికి సమన్యాయం ఉండాలి
కుల, మత, తారతమ్యాలు మాని
భారతీయులమన్న భావన
బలంగా కలగాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్


# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


## బాలకృష్ణుని వేషాదరణలతో చిన్నారుల సందడి











**దశ, రంగారెడ్డి :** జిల్లా పరిధిలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు చిన్నారులకు వారి వారి తల్లిదండ్రులు బాలకృష్ణుని వేషధారణలతో అలంకరింపజేసి వేడుకలను జరుపుకున్నారు. అందుకోసం ముందుగానే కృష్ణుని వేషాధారణకు అవసరమైన రెడీమేడ్ అలంకరణ వస్తువులను కొనుగోలు చేసి పెట్టుకున్నారు. ఇక కృష్ణాష్టమి పర్వదినం రావడంతో వారి పిల్లలకు కృష్ణుని వేషాలు వేసుకున్నారు. అనంతరం వారి పిల్లలను చూస్తూ తల్లిదండ్రులు మంత్రముగ్ధులవడం కనిపించింది. అయితే శ్రావణమాసంలో వచ్చే కృష్ణాష్టమి పండగకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా కృష్ణాష్టమి పండగ రోజు చాలా ప్రాంతాలలో ఉట్లు ఏర్పాటు చేసి వాటిని కొడుతుంటారు. అసలు కృష్ణాష్టమికి ఉట్లు ఎందుకు కొడతారో చాలా మందికి తెలియదు. ఇదో ధర్మసందేహంగా ఉంటుంది. ఆనాటి కృష్ణుడి గురించి నెమరేసుకుంటూ తల్లిదండ్రులు తమ చిన్నారులను కృష్ణుడు గోపికల మాదిరిగా సిద్ధం చేశారు.



# నర్సులే డాక్టర్లు!

❖ మన్సూరాబాద్ ఆసుపత్రిలో వైద్యుల నిర్వాకం..

❖ సిస్టర్లే మందులు రాస్తున్న వైనం... తప్పని పరిస్థితుల్లో వైద్యానికి ముందుకు వస్తున్న ప్రజలు.

❖ ఉన్నతాధికారులు కల్పించుకోవాలని స్థానికుల వేడుకోలు..






**దశ, ఎల్బీనగర్:** గతంలో నేను రాను బిడ్డ ప్రభుత్వ దావకానకు అనే రోజుల నుంచి ప్రభుత్వ దావకానలో సైతం మంచి వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అందుకోసం పూర్తిస్థాయిలో మందులను వైద్యులను అందుబాటులో ఉంచుతోంది. కానీ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ మనసురాబాద్ ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రభుత్వానికి సంబంధించిన వైద్యులు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వివిధ రకాల సీజనల్ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఖర్చు తక్కువ ఉంటుందన్న కారణంగా వచ్చిన వారిపై వైద్యులు తమ విశ్వరూపాన్ని చూస్తున్నారు. ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ తాము వచ్చేవరకు రోగులు ఉంటే సరి లేదంటే కిందిస్థాయి సిబ్బంది ఇచ్చిన



మందులు తీసుకొని వెళ్లాలని హుకుం జారీ చేస్తున్నట్లు సమాచారం . వైద్యులు సమయానికి రాకపోగా రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యుల తీరును స్థానికులు నుంచి విమర్శలు ఎదురయ్యేలా చేస్తుంది. ఇందులో భాగంగా శనివారం ఉదయం ఇతర పనుల నిమిత్తం హెల్త్ ఆఫీసర్ బయటికి వెళ్ళగా హెల్త్ ఆఫీసర్ ఆదేశాల మేరకే తాను రోగులను పరీక్షిస్తూ మందుల చీటీ రాసి పరీక్షిస్తున్నానని సిస్టర్లు చెబుతుండడం విచారకరంగా మారింది. దీంతో అక్కడికి వచ్చిన ఓ మహిళ ఎప్పుడు కూడా వైద్యులు అందుబాటులో ఉండరని, చేసేది లేక వ్యయప్రయాసాలకు ఓర్చుకోలేక తప్పదని ఇక్కడ చూపించుకోవాల్సి వస్తుందని వివరించారు. మందులు కూడా ఇష్టానుసారంగా ఇస్తూ రోగులను అవస్థల పాలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు జోక్యం కల్పించుకొని సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై "దశ" హెల్త్ ఆఫీసర్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## కొరివి కృష్ణస్వామి సేవలు మరువలేనివి

❖ బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు




**దశ సూర్యాపేట ప్రతినిధి :** స్వాతంత్ర యోధుడు, మాజీ మేయర్, పాత్రికేయులు కొరివి కృష్ణస్వామి సేవలు మరువలేనివి అని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కొరివి కృష్ణస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మదనాచారి, కూరాకుల శ్యామ్ నాగేంద్రబాబు, మధు, కిరణ్ ముత్యం నాగేంద్రబాబు, నాగరాజు, ముక్క సందీప్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు..

## భగవద్గీతలోని జ్ఞానాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి



**దశ సూర్యాపేట ప్రతినిధి :** భగవద్గీతలోని జ్ఞానాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ప్రబోధా సేవా సమితి త్రైత సిద్ధాంతం తొర్రూరు కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని సూర్యాపేట మండలం రత్నవరం గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మనిషికి భగవద్గీత అవసరం అని భగవద్గీత లోని జ్ఞానాన్ని సక్రమమైన దిశలో అర్థం చేసుకొని జీవితం కొనసాగించాలన్నారు. దేవాది దేవుడైన శ్రీకృష్ణుడు తెలిపిన భగవద్గీతను సర్వ మానవాళి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గణేష్, సుధాకర్, దశరథ, శ్రీను, యాకయ్య, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా కృష్ణాష్టమి



**దశ తార్నాక:** తార్నాక మున్సిఫల్ డివిజన్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమీ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తార్నాకలోని ఆత్మీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులను రాధా కృష్ణలుగా అందంగా అలంకరించారు. మహిళలంతా చేరి భక్తిగీతాలను ఆలపిస్తూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో డా. లక్కరాజు నిర్మల, నరసింహారావు. స్థానిక మహిళలు పాల్గొన్నారు. లాలాపేటలోని అన్ని దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమీ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఉట్టి కొటే కార్యక్రమాలతో సందడి నెలకొంది. వినోభానగర్లో చిన్నారులు చిన్ని కృష్ణుడు. రాధికా వేశధారణలతో ఆకట్టుకున్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

**దశ, ఇబ్రహీం పట్నం :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ , కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల



శివకుమార్, నూకం మల్లేష్, బైకని ఐలయ్య, నూకం జంగయ్య, నూకం రాయుడు, చీమర్ల గణేష్, నూకం యాదయ్య, ఆవ శ్రీశైలం,నూకం రాజు, ఆవ విగ్నేష్, తలారి నాగరాజు, నూకం రమేష్, తలారి శంకరయ్య, నూకం భాస్కర్, చీమర్ల లింగం, చీమర్ల శ్రామిక్, బోయిని పవన్, వెంకట్ రెడ్డి, బోయిని ప్రశాంత్, నూకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధున్ని అక్కున చేర్చుకున్న కల్వారి కుమార్



**దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** ఎలాంటి ఆదరణ లేకుండా నిస్సహాయ స్థితిలో రోడ్డుపై ఉంటున్న అనాథ వృద్ధుడిని డాక్టర్ ములుకాల కుమార్ (కల్వరి కుమార్) ఆశ్రయం కల్పించి, అక్కున చేర్చుకున్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇట్యాల, బోడేపల్లి సమీపంలో గత కొన్ని రోజులుగా అనాథ వృద్ధుడు (75) రోడ్డుపై నడవలేని నిస్సహాస్థితిలో ఉండగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న దహెగాం ఎస్ఐ విక్రమ్ తన సిబ్బందితో కలిసి వృద్ధుని వివరాలు సేకరించే ప్రయత్నం చేయగా, ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో ఆయన ఈ విషయాన్ని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ దృష్టికి తీసుకువెళ్లగా, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, సిఐ కుమారస్వామి ల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమం, వృద్ధుల మానసిక వికలాంగుల ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ములుకాల కుమార్ (కల్వరి కుమార్) కు సమాచారం అందించి, ఆ వృద్ధుడిని పోలీస్ కానిస్టేబుల్ మహేష్ సహాయంతో కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమానికి తీసుకువచ్చి, చేర్చారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధున్ని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమం అక్కున చేర్చుకొని, ఆశ్రయం కల్పించింది.

## పాకిస్తాన్ నుంచి వచ్చి..

మొదటి పేజీ తరువాయి

పడిపోయింది. ఆ తర్వాత అతడు క్రమంగా తన వైపుకు తిప్పుకున్నాడు. పెళ్లి చేసుకున్నాడు. హైదరబాద్ వారిద్దరు ఓ ప్రాంతంలో సంసారాన్ని మొదలుపెట్టారు. మొదట్లో ఆమెతో బాగానే ఉండే అతడు.. ఆ తర్వాత తను అసలు రూపాన్ని ప్రదర్శించడం మొదలుపెట్టాడు. ఇటీవల కాలంలో ఆ అమ్మాయిని దూరం పెట్టడం ప్రారంభించాడు. అతడి వ్యవహార శైలి పై ఆమెకు అనుమానం వచ్చింది..దీంతో అతడిని ఫాలో అయింది. అయితే అతడు మరో అమ్మాయి తో ఉంటున్నట్టు తేలింది. దీంతో వారిద్దరిని ఆ మహిళ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పింది. అయితే ఈ వ్యవహారంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూశాయి. పాక్‌కు చెందిన ఆ వ్యక్తి మనదేశంలోకి విజిటింగ్ వీసా మీద వచ్చాడు.. ఆ తర్వాత ఇక్కడే ఓ కంపెనీలో పని చేశాడు. అక్కడ పనిచేస్తున్న అమ్మాయిని ట్రాప్ చేశాడు. చివరికి పెళ్లి చేసుకొని ఇలా మోసం చేశాడు. అయితే కేవలం ఇతడు మాత్రమే కాకుండా.. చాలామంది పాకిస్తాన్ దేశస్తులు మన దేశంలో ఇలానే ఉన్నారని తెలుస్తోంది. వారంతా కూడా మన దేశపు గుర్తింపు కార్డులను పొందారని తెలుస్తోంది. వీరిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

## నిరుపేదలకు ఎల్ఓసి పెద్ద వరం

❖ మహమ్మద్ షకీల్



**దశ, తిరుమలగిరి:** తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన రెడ్డెబోయిన మాధవి అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెకు వైద్య చికిత్స కోసం బాధిత కుటుంబం సమస్యను యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ షకీల్ దృష్టికి తీసుకురాగా,తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో, మాధవికి రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మహమ్మద్ షకీల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహమ్మద్ షకీల్, “నిరుపేదలు ప్రైవేట్ వైద్య సేవలకు నోచుకోని సమయంలో, ఎల్ఓసి పథకం వారికి పెద్ద ఆర్థిక భరోసా కలిగిస్తోంది. ఇలాంటి సహాయం మరింత మందికి చేరేలా కృషి చేస్తాం” అని తెలిపారు